ప్రకాశం జిల్లా తేది:14.04.2024

**ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ గరుడ్ సుమిత్ సునీల్ ఐ.పి.యస్ గారు**

**కేంద్ర సాయుధ బలగాలు (BSF) మరియు పోలీస్ లతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన జిల్లా ఎస్పీ గారు**

**ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చేయడమే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం యొక్క లక్ష్యం**

**ప్రశాంత వాతావరణంలో ఎన్నికలే లక్ష్యం... ఓటర్లకు స్వేచ్చాయుత వాతావరణం కలిగించడమే ధ్యేయం**

సార్వత్రిక ఎన్నికలు-2024 నేపథ్యంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యమని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. ఓటర్లను చైతన్యవంతులు చేయుటకు ఆదివారం కేంద్ర సాయుధ బలగాలు(BSF), ఆర్మ్డ్ , స్వాట్ టీం మరియు సివిల్ పోలీస్ లు అధికారులు మరియు సిబ్బందితో కలసి  జిల్లా ఎస్పీ గారు ఒంగోలు టౌన్ లోని కొత్తపట్నం సెంటర్, కమ్మపాలెం, గోపాలనగరం, శ్రీనివాస థియేటర్, ఇస్లాంపేట, బండ్లమిట్ట సెంటర్, పార్వతమ్మ టెంపుల్, గాంధీ పార్క్, సాయిబాబా టెంపుల్, గద్దలగుంట, మామిడిపాలెం, శర్మ కాలేజీ సెంటర్, కలెక్టరేట్, మస్తాన్ దర్గా సెంటర్, రైల్వే స్టేషన్ రోడ్ మీద గా చర్చి సెంటర్ మీదగా కవాతు (ఫ్లాగ్ మార్చ్) ను నిర్వహించారు.

జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా, ప్రజల్లో ఉన్న భయాందోళలనలు పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా ప్రశాంత వాతవరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని తెలిపారు. ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శక, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు పోలీసులు ప్రజలకు తోడుంటారని,  ప్రజలకు భద్రత కల్పించుటకు పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలియచేసారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి చట్టవ్యతిరేక/అసాంఘిక సంఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు, గొడవలు, అల్లర్లు సృష్టించే వ్యక్తుల సమాచారం అందించాలని

కోరారు. పౌరులు ఎన్నికల నియమ నిబంధనలకు లోబడి నడుచుకోవాలని, ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు పాల్పడినా, గొడవలు సృష్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ (క్రైమ్) శ్రీధర్ రావు,ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ యం.కిషోర్ బాబు, ఏఆర్ డిఎస్పీ చంద్రశేఖర్, ఒంగోల్ సబ్ డివిజన్ సీఐ లు, ఎస్సైలు, *BSF* అధికారులు, సిబ్బంది మరియు పోలీస్   సిబ్బంది పాల్గొన్నారు.

